# దీపావళికి 'సమర్థనం' సంబరం

**కెంగేరి, న్యూస్‌టుడే :** చీకటి తొలగించి వెలుగులు చిమ్మేదే దీపావళి పండుగ! ఈ మహా సంకల్పాన్ని లోకానికి చాటేందుకు మంత్రి స్క్వైర్‌లో సమర్థనం ట్రస్ట్ సభ్యులు 25 మంది దివ్యాంగుల సాయంతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకోనున్నారు. దృష్టి కోల్పోయిన వారికి అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామని సమర్థనం సభ్యులు వివరించారు. ప్రదర్శనల కోసం బాలలకు శిక్షణ ఇస్తున్నామని మంత్రి మాల్ ప్రముఖుడు నితిన్‌బిర్ సోమవారం వివరించారు. దివ్యాంగులను సామాజిక, ఆర్థిక రంగాల్లో ప్రోత్సహించేందుకు సమర్థనం సంస్థ చేస్తున్న సేవలను ఆయన ప్రస్తుతించారు.



మంత్రి మాల్‌కు విచ్చేసిన దివ్యాంగులు